మనం
నిజామాబాద్
కామారెడ్డి
ఆదివారం । 19 । ఏప్రిల్ । 2026 పేజీలు: 7




## వెల్ఫేర్ వీక్‌ను విజయవంతంగా
# నిర్వహించాలి

- రాష్ట్ర ముఖ్య కార్యదర్శి రామకృష్ణ ఆదేశాలు.
- వెల్ఫేర్ విద్యాసంస్థల్లో కిచెన్, శానిటేషన్ సదుపాయాల మెరుగుదల చేయాలి.
- హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో పేరెంట్స్-టీచర్ సమావేశాలు నిర్వహించాలి.
- స్కిల్ డెవలప్మెంట్, సమ్మర్ క్యాంపులు, క్రీడలు, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ కార్యక్రమాలు నిర్వహించాలి.
- బడి బాట కార్యక్రమంతో విద్యాపట్ల ఆసక్తి పెంపొందించాలి.

*పోడు భూములు మరియు ఇతర రైతు సమస్యల పరిష్కారంపై జిల్లా పరిపాలన దృష్టి సారించింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కాగా ఏప్రిల్ 17న హైదరాబాద్లోని బీఆర్కేఆర్ భవన్లో తెలంగాణ అగ్రికల్చర్ అండ్ ఫార్మర్ వెల్ఫేర్ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి సంబంధించిన మినిట్స్ ఈ సందర్భంగా సమీక్షించారు.*

2



# పోడు రైతుల సమస్యలకు అత్యంత ప్రాధాన్యత

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కీలక ఆదేశాలు.
- పోడు రైతుల సమస్యలకు అత్యంత ప్రాధాన్యత, త్వరిత పరిష్కారం తప్పనిసరి.
- శాఖల మధ్య సమన్వయం పెంచి, రైతులకు న్యాయం చేయాలి.

2

- పెండింగ్ దరఖాస్తులు పరిశీలించి, అర్హులకు వెంటనే ప్రయోజనాలు అందించాలి.
- ప్రధాన సమస్యల పరిష్కారానికి చర్యలు.
- భూ రికార్డుల లోపాలు, సర్వే సమస్యలు, సరిహద్దు వివాదాలకు ప్రత్యేక దృష్టి.
- రైతుల సౌకర్యాల మెరుగుదల, అభివృద్ధి పనులకు ఆటంకాలు తొలగింపు.
- ప్రభుత్వ పథకాలు పూర్తిగా అమలు, రైతు భరోసా వంటి సహాయాలు చేరేలా కృషి.

# అజాగ్రత్తే అంతుచూస్తోంది

- రోడ్డు ప్రమాదాల నివారణకు సమష్టిగా కదలాలి.
- కామారెడ్డి జిల్లా ఏఎస్పీ చైతన్య రెడ్డి పిలుపు.
- బిక్కనూరులో ఘనంగా 'ఆరైవ్ అలైవ్' సదస్సు.




బిక్కనూరు, ఏప్రిల్ 18 ( మనం న్యూస్ ): రాష్ట్ర రహదారులపై రోజురోజుకూ పెరిగిపోతున్న రోడ్డు ప్రమాదాల పట్ల కామారెడ్డి జిల్లా అదనపు పోలీసు సూపరిండెంట్ (ఏఎస్పీ) చైతన్య రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నేతృత్వంలోని 'ప్రజా పాలన' 99 రోజుల ప్రణాళికలో భాగంగా, బిక్కనూరు పోలీసు సర్కిల్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎస్వీ గార్డెన్లో 'ఆరైవ్ అలైవ్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సుకు వివిధ గ్రామాల నుంచి ప్రజలు, ప్రజా ప్రతినిధులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

సదస్సులో ప్రధాన ప్రసంగం చేసిన ఏఎస్పీ చైతన్య రెడ్డి, వాహనదారులకి తగు జాగ్రత్తలు సూచించారు. అధికారి మాట్లాడుతూ హెల్మెట్ మీ రక్షణకే 'హెల్మెట్ ధరించడం పోలీసుల చలాన్ల నుంచి తప్పించుకోవడానికి కాదు, ప్రమాదం జరిగినప్పుడు మీ తలను కాపాడుకోవడానికి

-మిగతా 2లో

# పోడు రైతుల సమస్యలకు అత్యంత ప్రాధాన్యత

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కీలక ఆదేశాలు.**
**- పోడు రైతుల సమస్యలకు అత్యంత ప్రాధాన్యత, త్వరిత పరిష్కారం తప్పనిసరి.**
**- శాఖల మధ్య సమన్వయం పెంచి, రైతులకు న్యాయం చేయాలి.**
**- పెండింగ్ దరఖాస్తులు పరిశీలించి, అర్హులకు వెంటనే ప్రయోజనాలు అందించాలి.**
**ప్రధాన సమస్యల పరిష్కారానికి చర్యలు.**
**- భూ రికార్డుల లోపాలు, సర్వే సమస్యలు, సరిహద్దు వివాదాలకు ప్రత్యేక దృష్టి.**
**- రైతుల సౌకర్యాల మెరుగుదల, అభివృద్ధి పనులకు ఆటంకాలు తొలగింపు.**
**- ప్రభుత్వ పథకాలు పూర్తిగా అమలు, రైతు భరోసా వంటి సహాయాలు చేరేలా కృషి.**

కామారెడ్డి, ఏప్రిల్ 18 ( మనం జిల్లా ప్రతినిధి ): పోడు భూములు మరియు ఇతర రైతు సమస్యల పరిష్కారంపై జిల్లా పరిపాలన దృష్టి సారించింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కాగా ఏప్రిల్ 17న హైదరాబాద్లోని బీఆర్కేఆర్ భవన్లో తెలంగాణ అగ్రికల్చర్ అండ్ ఫార్మర్ వెల్ఫేర్ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి సంబంధించిన మినిట్స్ను ఈ సందర్భంగా సమీక్షించారు. ఆ సమావేశంలో కమిషన్ సభ్యులు, గిరిజన రైతు నాయకులు, అలాగే జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ., పోడు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంచి, రైతులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రత్యేకంగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి వెంటనే ప్రయోజనం చేకూరేలా చూడాలని అన్నారు. భూ రికార్డుల్లో ఉన్న లోపాలు, సర్వే సమస్యలు, సరిహద్దు వివాదాల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. రైతులకు అందాల్సిన సౌకర్యాలు మెరుగుపర్చడం, అభివృద్ధి పనులకు ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవడం, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పూర్తిగా చేరేలా కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓలు ఎన్.వి. గిరి, ప్రభాకర్, డీటీడబ్ల్యూఓ, డీఆర్డీఏ, అటవీ, విద్యుత్, వ్యవసాయం తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# వెల్ఫేర్ వీక్ను విజయవంతంగా నిర్వహించాలి





**- రాష్ట్ర ముఖ్య కార్యదర్శి రామకృష్ణ ఆదేశాలు.**
**- వెల్ఫేర్ విద్యాసంస్థల్లో కిచెన్, శానిటేషన్ సదుపాయాల మెరుగుదల చేయాలి.**
**- హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో పేరెంట్స్-టీచర్ సమావేశాలు నిర్వహించాలి.**
**- స్కిల్ డెవలప్మెంట్, సమ్మర్ క్యాంపులు, క్రీడలు, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ కార్యక్రమాలు నిర్వహించాలి.**
**- బడి బాట కార్యక్రమంతో విద్యాపట్ల ఆసక్తి పెంపొందించాలి.**

కామారెడ్డి, ఏప్రిల్ 18 ( మనం జిల్లా ప్రతినిధి ): ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 20 నుంచి 26 వరకు నిర్వహించనున్న వెల్ఫేర్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి రామకృష్ణ సూచించారు. శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో ఆయన పలు మార్గదర్శకాలు ఇచ్చారు. రాష్ట్రంలోని అన్ని వెల్ఫేర్ విద్యాసంస్థల్లో విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ ప్రత్యేక డ్రైవ్లో కిచెన్, శానిటేషన్ సదుపాయాల మెరుగుదల, హాస్టళ్లలో మైనర్ రిపేర్స్, విద్యార్థుల కోసం టాలెంట్ ఫెస్ట్ నిర్వహణపై దృష్టి సారించాలని తెలిపారు.

**సౌకర్యాల మెరుగుదలకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలి.**

అలాగే హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో పేరెంట్స్-టీచర్ సమావేశాలు నిర్వహించి విద్యార్థుల అభివృద్ధిపై చర్చించాలని సూచించారు. నైపుణ్యాల పెంపుకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, సమ్మర్ క్యాంపులు, క్రీడలు, ఆర్ట్ & క్రాఫ్ట్ కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. బడి బాట కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తి పెంపొందించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వెల్ఫేర్ వీక్ సందర్భంగా విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, సౌకర్యాల మెరుగుదల కోసం అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్లు విక్టర్, మేడం మోహన్, ఆర్డీఓలు ఎన్వీ గిరి, ప్రభాకర్, వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అజాగ్రత్తే అంతుచూస్తోంది

**మొదటి పేజీ తరువాయి**

అని ప్రతి ఒక్కరూ గుర్తించాలి.' అని తెలియజేసారు. మద్యం తాగి వాహనం నడపడం అనేది కేవలం ఒక తప్పు మాత్రమే కాదు, అది ఉన్మాదం కంటే ప్రమాదకరమని ఆమె హెచ్చరించారు. అమాయకుల ప్రాణాలను బలితీసుకునే హక్కు ఎవరికీ లేదని స్పష్టం చేశారు. 2024లో జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల వల్ల 275 మరణాలు సంభవించగా, పోలీసుల నిరంతర నిఘా మరియు అవగాహన కార్యక్రమాల వల్ల 2025లో ఈ సంఖ్యను 225కు తగ్గించగలిగామని తెలిపారు. ప్రజలు సహకరిస్తే జిల్లాను ప్రమాద రహితంగా మార్చవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజల సంక్షేమంతో పాటు వారి భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన వినూత్న చర్యలను ఆయన వివరించారు. జాతీయ రహదారిపై ప్రతి 30 కిలోమీటర్లకు ఒక అధునాతన ట్రామా కేర్ సెంటర్ను ఏర్పాటు చేస్తున్నారు అని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే బాధితులకు 'గోల్డెన్ అవర్'లో వైద్యం అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

**కదిలించిన కళాజాతా - ఎంఎస్ఎన్ ఫార్మా చేయూత.**

ఈ కార్యక్రమానికి ఎంఎస్ఎన్ ఫార్మా సంస్థ తమ సామాజిక బాధ్యత సి ఎస్ ఆర్ కింద ఆర్థిక సహకారాన్ని అందించింది. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, పరిశ్రమల లోపల పాటించే భద్రతను రహదారులపై కూడా పాటించాలని కోరారు. అనంతరం కళాజాతా బృందం తమ పాటలు, ప్రదర్శనల ద్వారా రోడ్డు ప్రమాదాల వల్ల చితికిపోతున్న కుటుంబాల గాథలను వివరించి, అక్కడ ఉన్న ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేశారు. ఇంటి వద్ద ఎదురుచూసే వారిని మరువకండి అనే సందేశం ఇచ్చారు.

బిక్కనూరు సీఐ సంపత్ కుమార్ మరియు ఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతూ, పోలీసులు వేసే చలాన్లు ప్రభుత్వ ఆదాయం కోసం కాదని, అది మీలో బాధ్యతను పెంచడానికేనని హితవు పలికారు. 'మీరు క్షేమంగా తిరిగి వస్తారని ఇంట్లో ఎదురుచూసే తల్లిదండ్రులు, భార్యాపిల్లలను గుర్తుంచుకుని వాహనం నడపండి' అని ఎమోషనల్గా విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎంఎస్ఎన్ సంస్థ సౌజన్యంతో ప్రజలకు, మీడియా ప్రతినిధులకు ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారు.



# తాండాలకు హోదా ఇచ్చాం ఇప్పుడు నిధులు ఎక్కడ..?

**- మాజీ ఎమ్మెల్యే జాజాల సూటి ప్రశ్నలు.**
**- జీఓలు చూపండి అంటూ ప్రభుత్వంపై విమర్శలు**



నాగిరెడ్డిపేట, ఏప్రిల్ 18 ( మనం న్యూస్ ): తాండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి గిరిజన ప్రాంతాలకు అభివృద్ధి దారులు చూపించిన ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్ అన్నారు. నాగిరెడ్డిపేట మండలం మెల్లకుంట తాండా గ్రామ పంచాయతీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. గ్రామస్థులు, పార్టీ శ్రేణులు భారీగా పాల్గొని వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.

తెలంగాణ సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ., ప్రతి తాండా నా తాండానే అన్న భావంతో పనిచేశానని, రాజకీయాలు పక్కనబెట్టి అభివృద్ధికే ప్రాధాన్యత ఇచ్చానని సురేందర్ పేర్కొన్నారు.

**మెల్లకుంటకు నిధులు ఎక్కడ..?**

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో భాగమైన మెల్లకుంట తాండాకు నిధులు ఎందుకు ఇవ్వడం లేదని నేరుగా ప్రశ్నించారు. రెండు సంవత్సరాలుగా అభివృద్ధి పనులు ఎక్కడ జరిగాయో చెప్పాలని స్థానిక ఎమ్మెల్యేకు సవాల్ విసిరారు. నిధులు తెచ్చి ఉంటే జీఓ కాపీలు చూపండి అంటూ కఠిన వ్యాఖ్యలు చేశారు.

**ఒత్తిళ్లు రాజకీయ వేధింపులా..?**

సర్పంచ్లను పార్టీ మారమని ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. తమ కాలంలో ఎవరిపై ఒత్తిడి చేయలేదని, ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందని విమర్శించారు.

**మళ్లీ మా ప్రభుత్వమే....**

ఈరోజు నిధులు ఆపినా రేపు మళ్లీ తమ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని, కేసీఆర్ తిరిగి సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. తమ పాలనలో ఎస్సీ, ఎస్టీ సబ్ప్లాన్ కింద భారీ నిధులు ఇచ్చి, ప్రతి తాండాకు రోడ్లు, ట్రాక్టర్లు అందించామని గుర్తుచేశారు.



**హామీలే మిగిలాయా..?**

రైతుబంధు, పింఛన్లు, రుణమాఫీ హామీలు అమలు కాలేదని మండిపడ్డారు. గిరిజన గురుకులాల పరిస్థితి దయనీయంగా మారిందని, యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రచారం ఎక్కువ, పనులు తక్కువ అంటూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

**విద్యార్థిని ఘటనపై స్పందన.**

ఇటీవల జరిగిన విద్యార్థిని మృతి ఘటనపై స్పందిస్తూ, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఇప్పటికి ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జనార్దన్ గౌడ్,  వంశీ గౌడ్, బాల్యానాయక్, మనోహర్ రెడ్డి, గుర్రాల సిద్దయ్యా, ప్రతాపరెడ్డి, దేవిసింగ్, గోవింద్, మోహన్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

---

# పాఠశాల బస్సులు, వ్యాన్లు బాధ్యతతో నడపాలి

**- ఎస్ఐ తిరుపతి.**





భీంగల్, ఏప్రిల్ 18 ( మనం న్యూస్ ): పాఠశాల బస్సులు, వ్యాన్లు బాధ్యతతో నడపాలని ఎస్ఐ తిరుపతి అన్నారు. జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు భీమ్గల్ ఎస్ సిహెచ్. తిరుపతి ఆధ్వర్యంలో శనివారం శ్రీ సరస్వతి విద్యా మందిర్ పాఠశాల వద్ద అరైవ్- అలైవ్' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పోలీస్ కమిషనర్ సూచనలు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా చేపట్టిన' అరైవ్- అలైవ్' కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై భారీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ., ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి, తమ ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. పాఠశాల విద్యార్థులకు తీసుకెళ్లే సమయంలో జాగ్రత్తగా పాటించుతూ నడిపివ్వాలి పాఠశాల చిన్నారులకు ఎక్కించే సమయంలో దించే సమయంలో జాగ్రత్తలు పాటించాలి. పిల్లల కొరకు స్కూల్ కు వచ్చి ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది ప్రమాద సమయంలో ప్రాణ రక్షణకు కవచంలా పని చేస్తుందని తెలిపారు. స్కూల్ వ్యాన్లకు కానీ బస్సులకు పూర్తిగా పత్రాలను ఉంచుకోవాలని, లేనివారికి వాహనాల తనిఖీల్లో పట్టుబడితే చట్టారీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అజాగ్రత్త వల్ల, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అతివేగం ప్రమాదకరమని హెచ్చరించారు. యువత రాష్ డ్రైవింగ్ చేయొద్దని, మైనర్ యువకులకు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని కోరారు. యువతీ యువకులు 18 సంవత్సరాలు పైబడిన వారు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉన్నప్పుడే వాహనాలను నడిపి ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ నియమాలను ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయకుండా బాధ్యతతో కలిగిన డ్రైవింగ్ చేస్తూ పోలీసులను సహకరిస్తూ వాహనాలను నడిపోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ అబ్దుల్ సత్తార్, పోలీస్ సిబ్బంది మధు, మంగీలాల్, తదితరులు  పాల్గొన్నారు.

---



# ఘనంగా విరాట్ హిందూ సమ్మేళనం కార్యక్రమం

భీంగల్, ఏప్రిల్ 18 ( మనం న్యూస్ ): భీంగల్ పట్టణంలో శనివారం విరాట్ హిందూ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీంగల్ హిందూ ఉప ఖండ సభ్యులు పాల్గొని హిందూ ధర్మం విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ., భారతీయ ఆత్మ హిందూ ధర్మం అని, దేశాన్ని ప్రపంచంలో విశ్వగురువుగా నిలబెట్టడమే తమ లక్ష్యమని తెలియజేశారు. ఆర్ ఎస్ ఎస్ వందేళ్ల ప్రస్థానం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ భారీ ప్రదర్శనకు మహిళలు, పురుషులు, చిన్నారులు వేలాదిగా తరలి వచ్చి తమ హిందుత్వాన్ని చాటి చెప్పినారు. హిందూ సమాజ ఐక్యతను చాటుతూ సభా ప్రాంగణం అంత జన సంద్రంలా మారింది. ప్రతీ ఒక్కరు ధర్మ రక్షణకు నడుం బిగించాలని అన్నారు.

# ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలి

**- ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్**

భీంగల్, ఏప్రిల్ 18 ( మనం న్యూస్ ): మండలంలోని పల్లికొండ గ్రామంలో ఉపాధి హామీ పథకంలో సీసీటీ పనులు అలాగే పల్లికొండ, పురాణిపేట్, నర్సరీ లను ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ., కూలీల హాజరు రిజిస్టర్ పరిశీలించి ఎన్



ఎమ్ ఎస్ ద్వారా ముఖహాజరు పరిశీలించారు. వేసవికాలం దృష్ట్యా ఉదయమే పనులకు హాజరు కావాలని, నాణ్యతతో కొలతల ప్రకారం పనులు చేపట్టాలని సంతోష్ కుమార్ కోరారు. అదేవిధంగా జాబ్ కార్డు విషయంలో వేతనాల చెల్లింపు విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే తెలపాలని ఎంపీడీవో కోరారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ పిండి మనుష అశోక్, బుర్ర సుమ దేవేందర్ గౌడ్, ఉప సర్పంచ్ వెన్నుపోతుల చిన్న బాలయ్య, పంచాయతీ కార్యదర్శిలు అంజయ్య, రామ్ మోహన్, ఉపాధి హామీ అధికారులు తదితరులు ఉన్నారు.







## ఘనంగా విరాట్ హిందూ సమ్మేళనం కార్యక్రమం

భీంగల్, ఏప్రిల్ 18 ( మనం న్యూస్ ): భీంగల్ పట్టణంలో శనివారం విరాట్ హిందూ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీంగల్ హిందూ ఉప ఖండ సభ్యులు పాల్గొని హిందూ ధర్మం విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ., భారతీయ ఆత్మ హిందూ ధర్మం అని, దేశాన్ని ప్రపంచంలో విశ్వగురువుగా నిలబెట్టడమే తమ లక్ష్యమని తెలియజేశారు. ఆర్ ఎస్ ఎస్ వందేళ్ల ప్రస్థానం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ భారీ ప్రదర్శనకు మహిళలు, పురుషులు, చిన్నారులు వేలాదిగా తరలి వచ్చి తమ హిందుత్వాన్ని చాటి చెప్పినారు. హిందూ సమాజ ఐక్యతను చాటుతూ సభా ప్రాంగణం అంత జన సంద్రంలా మారింది. ప్రతీ ఒక్కరు ధర్మ రక్షణకు నడుం బిగించాలని అన్నారు.





## ద్విచక్ర వాహనదారులకు ఉచిత హెల్మెట్ల పంపిణీ

నాగిరెడ్డిపేట, ఏప్రిల్ 18 ( మనం న్యూస్ ): రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో శనివారం పోలీసులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్, సీఐ రాజిరెడ్డి, ఎస్ఐ భార్గవ్ గౌడ్ ఆధ్వర్యంలో 50 మంది ద్విచక్ర వాహనదారులకు ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ., ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ ప్రాణ రక్షక సాధనమని, ప్రమాదాల సమయంలో అది సంజీవినిలా పనిచేస్తుందని తెలిపారు. మన శరీరంలో తల భాగం అత్యంత ముఖ్యమైందని, తలకు గాయం అయితే ప్రాణాపాయం కలగొచ్చని హెచ్చరించారు.అలాగే, శరీరంలోని ఇతర గాయాలు చికిత్సతో నయం కావచ్చని, కానీ తల రక్షణ అత్యంత అవసరమని వివరించారు. కాబట్టి ద్విచక్ర వాహనంపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు స్థానికులు పాల్గొన్నారు.

# గ్రామ ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడుగా గోవింద్ ఏకగ్రీవంగా ఎన్నిక

**- ఈనెల 26న ఘనంగా శ్రీ శ్రీ జగదాంబ దేవి, సేవాలాల్ ఆలయ ఏకాదశి వార్షికోత్సవం.**



భీంగల్, ఏప్రిల్ 18 ( మనం న్యూస్ ): భీంగల్ మండలం కారేపల్లి గ్రామంలో శనివారం నూతనగా గ్రామ, ఆలయ కమిటీ అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు సభ్యులను ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా బాదావత్ గోవింద నాయక్, ఉపాధ్యక్షుడిగా బాణావత్ ప్రేమ్ కుమార్, కార్యదర్శిగా మూడ ప్రకాష్, స్వయక్త కార్యదర్శిగా భూక్య వెంకట్ రామ్, సభ్యులుగా ధరావత్, దేవిచంద్, రామవత్ మల్లేష్, ధారావత్ రాములు, మూడవత్ రమేష్, మూడవత్ వెంకట్రాం లను గ్రామ పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నుకోబడ్డ అధ్యక్షుడు మాట్లాడుతూ., గ్రామస్తులు తనపై నమ్మకంతో గ్రామ కమిటీ ఆలయ కమిటీ అధ్యక్షుడుగా ఎన్నుకున్నందుకు గ్రామస్తులకు నమ్మకంతో ఆలయ కమిటీకి గ్రామస్తులకు సేవకుడుగా పనిచేసి చూపిస్తానని నూతనంగా ఎన్నుకోబడ్డ ఆలయ కమిటీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గోవింద్ అన్నారు. అలాగే ఈనెల 26 ఆదివారం సేవాలాల్ ఆలయ వార్షికోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జాతర ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున గ్రామం నుండి చుట్టుపక్కల ఉన్న తాండ వాసులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని సేవాలాల్ మహారాజ్ కృప అభిషేకం తో పాటు జాతర ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్నసత్రం ఏర్పాటు చేయడం జరిగింది. భక్తులు ఈ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు పాల్గొని విజయవంతం చేయాలని గ్రామ ఆలయ కమిటీ చైర్మన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ చంద్రకళ వాసు నాయక్, ఎంపీటీసీ గోవింద్ నాయక్, మాజీ గ్రామ ఆలయ కమిటీ అధ్యక్షుడు బాదావత్ గంగాధర్, నాయకులు అంబోజి నాయక్,నరేష్, మోహన్,ఆలయ పూజారి తౌరియా నాయక్, కారోబారీలు, పెద్ద మనుషులు వివిధ పార్టీల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేర నియంత్రణతో పాటు ప్రాణరక్షణలోనూ ముందున్న కామారెడ్డి పోలీసులు

**- పోలీసుల సాహసానికి ఎస్పీ ప్రశంసలు**

**- ప్రాణాలు కాపాడిన పోలీస్ సిబ్బందికి నజరానా.**



కామారెడ్డి, ఏప్రిల్ 18 ( మనం న్యూస్ ): జిల్లాలో నేర నియంత్రణతో పాటు ప్రాణరక్షణలోనూ కామారెడ్డి పోలీసులు ముందంజలో నిలుస్తున్నారు. విధి నిర్వహణలో అప్రమత్తత, సాహసం, మానవతా దృక్పథంతో ప్రాణాలను కాపాడిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర అభినందించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో వారిని సన్మానిస్తూ నగదు బహుమతులు అందించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో చోటుచేసుకున్న ఘటనల్లో పోలీసులు చూపిన సమయస్ఫూర్తి పలువురికి ప్రాణదాయకంగా మారింది. బాన్సువాడలో ఆస్తి వివాదాల కారణంగా ఉరివేసుకున్న వ్యక్తిని బ్లూ కోలట్స్ సిబ్బంది డి. నవీన్, రాములు తలుపులు పగలగొట్టి కాపాడగా, రాజంపేట మండలం బసవన్నపల్లిలో వాటర్ ట్యాంకి ఎక్కి ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తిని కానిస్టేబుల్ జె. శ్రీనివాస్, హోంగార్డ్ రాజిరెడ్డి సాహసోపేతంగా రక్షించారు. అలాగే సదాశివనగర్ మండలం టిక్రియాల్ చెరువు వద్ద అర్ధరాత్రి ఆత్మహత్యాయత్నం చేసిన వ్యక్తిని వినయ్ రెడ్డి, మురళి, శ్రీనివాస్ సమయస్ఫూర్తితో నిలువరించారు. మరోవైపు రామారెడ్డి పరిధిలో అక్రమ రేషన్ బియ్యం రవాణాపై పోలీసులు మెరుపుదాడి నిర్వహించి సుమారు 8 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

**జరగబోయే నేరాన్ని ఆగిన పోలీసులు**

కామారెడ్డి పట్టణంలో గస్తీ నిర్వహిస్తున్న సిబ్బంది అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని జరగబోయే నేరాన్ని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ., మానవ ప్రాణం అమూల్యమైనది. క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు కుటుంబాలకు తీవ్ర విషాదాన్ని మిగులుస్తాయి. సమస్యల పరిష్కారం కోసం ఆత్మహత్య మార్గం కాదు. ఒత్తిడిలో ఉన్నవారు పోలీసుల సహాయం తీసుకోవాలి. 'డయల్ 100' సేవలను వినియోగించుకోవాలి అని సూచించారు. ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించిన సిబ్బంది నిజమైన 'ఖాకీ హీరోలు' అని కొనియాడిన ఎస్పీ, నేర నియంత్రణతో పాటు మానవతా సేవలతో పోలీస్ శాఖ ప్రతిష్ట మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.




## భీంగల్ కి శాశ్వత తహశీల్దార్ లేకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు

భీంగల్, ఏప్రిల్ 18 ( మనం న్యూస్ ): పాత తాలూకా కేంద్రంగా ఉన్న భీంగల్ తహసీల్దార్ కార్యాలయంలో శాశ్వత తహసీల్దార్ లేకపోవడంతో పాలన స్తంభించిపోయింది. ఇక్కడ తహసీల్దార్గా పనిచేసిన మొహమ్మద్ షబ్బీర్ను గత నెల 11న జిల్లా అధికారులు రాజకీయ ఒత్తిళ్ల మేరకు బదిలీ చేసి, కలెక్టర్ కార్యాలయానికి డిప్యూటేష్ప పంపించారు. అప్పటి నుండి దాదాపు 45 రోజులు గడిచినా కొత్త తహసీల్దార్ను నియమించలేదు. ప్రస్తుతం డిప్యూటీ తహసీల్దార్కు అదనపు బాధ్యతలు అప్పగించారు. దీంతో తహసీల్దార్ కార్యాలయానికి వివిధ పనుల కోసం వస్తున్న ప్రజలు అధికారులు అందుబాటులో లేక పనులు జరగక నిరాశతో వెనుదిరుగుతున్నారు. ప్రతిరోజూ వందలాది మంది కార్యాలయానికి వచ్చి పనులు పూర్తికాక తిరిగి వెళ్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఇంకా కార్యాలయం ఊరి చివరన ఉండటంతో ప్రజలు మరింత ఇబ్బందులు పడుతున్నారు. ఒకవైపు అధికారులు లేకపోవడం, మరోవైపు దూరం ప్రయాణించి వచ్చినా పనులు కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. కావున పై అధికారులు వెంటనే స్పందించి శాశ్వత తహశీల్దార్ ను నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

# కాంగ్రెస్కు మహిళల ఉసురు తగులుతుంది

**బిక్కనూరులో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం. మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ వైఖరి సిగ్గుచేటు. బీజేపీ మండల అధ్యక్షులు ఉప్పరి రమేష్**





బిక్కనూరు, ఏప్రిల్ 18 ( మనం న్యూస్ ): పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ తన ద్వంద్వ నీతిని చాటుకుందని భిక్కనూర్ బీజేపీ మండల కమిటీ ధ్వజమెత్తింది. శనివారం మండల అధ్యక్షులు ఉప్పరి రమేష్ ఆధ్వర్యంలో బిక్కనూరు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ తీరుకు నిరసనగా భారీ ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసి, పార్టీ శ్రేణులు నినాదాలతో హోరెత్తించారు.

**మహిళా శక్తిని తక్కువ అంచనా వేయకండి**

ఈ సందర్భంగా ఉప్పరి రమేష్ మాట్లాడుతూ., దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించే చారిత్రాత్మక బిల్లును కాంగ్రెస్ అడ్డుకోవడం ఆ పార్టీ పతనానికి నాంది అని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు మహిళలను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే వాడుకుంటున్నారని, వారికి నిజమైన గౌరవం ఇవ్వడంలో ఎప్పుడూ విఫలమవుతూనే ఉన్నారని మండిపడ్డారు. మహిళా బిల్లును వ్యతిరేకించినందుకు కాంగ్రెస్ నాయకులు దేశంలోని మహిళా లోకానికి తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పార్లమెంటులో బిల్లుకు మద్దతు ఇవ్వని నిన్నటి రోజును భారతదేశ చరిత్రలో ఒక 'చీకటి దినం'గా వారు అభివర్ణించారు. మహిళా శక్తి తలుచుకుంటే భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ ఆనవాళ్లు లేకుండా పోతాయని, రాబోయే రోజుల్లో మహిళలే ఆ పార్టీకి బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు అత్తెల్లి తిరుమలేష్, పొన్నాల రంజిత్, లక్ష్మీదేవిపల్లి సర్పంచ్ లింగారెడ్డి, అంతంపల్లి ఉపసర్పంచ్ గోల్కొండ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు వివిధ గ్రామాలకు చెందిన గ్రామ అధ్యక్షులు, అనుబంధ విభాగాల నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని కాంగ్రెస్ వ్యతిరేక నినాదాలు చేశారు.





# బి.సి సంఘం నియోజకవర్గ ఇంచార్జిగా వెంకట్ నియామకం

మెండోరా, ఏప్రిల్ 18 ( మనం న్యూస్ ): మెండోరా మండలం చాకిర్యాల్ గ్రామానికి చెందిన కొరపాల వెంకట్ ను బి.సి. సంక్షేమ సంఘం బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జిగా నియమించినట్లు బి.సి. సంఘం జిల్లా అధ్యక్షులు కొండవీటి శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., వెంకట్ ఉత్సాహంతో సంఘ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, బలహీన వర్గాలకు రాజ్యాధికారం సాధించేందుకు కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే బాల్కొండ నియోజకవర్గ పరిధిలో విస్తృతంగా పర్యటిస్తూ బి.సి.లను చైతన్యపరుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి.సి. సంక్షేమ సంఘం జిల్లా విశ్రాంత ఉద్యోగ సంఘం కన్వీనర్ మంచిర్యాల ప్రభాకర్, బి.సి. ఆర్మూర్ డివిజన్ అధ్యక్షులు ఎస్. రుక్మాజీ, మెండోర మండల అధ్యక్షులు చెట్పల్లి రాజు, చాకిర్యాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



# గులాబీ పువ్వులతో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

బీబీపేట్, ఏప్రిల్ 18 ( మనం న్యూస్ ): బీబీపేట మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయం వద్ద గల రోడ్డుపై స్థానిక ఎస్ఐ విజయ్ కొండ అరైవ్ -ఆలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా వాహనదారులకు గులాబీ పువ్వులతో ట్రాఫిక్ నిబంధన గురించి వివరించారు. వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాన్ని నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదు అని తెలిపారు. వాహనాన్ని నడిపేటప్పుడు సరైన ధ్రువపత్రాలు వెంటపెట్టుకొని నడపాలని సూచించారు. మైనర్ పిల్లలకు వాహనాన్ని ఇవ్వడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలను నివారించుటకు పోలీస్ శాఖ వారికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వాహనదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# జనగణనలో గృహ గణన, గృహ జాబితా చాలా ముఖ్యమైనది

**- జనగణన మండల అధికారి, తహసీల్దార్ వేణుగోపాల్.**

బిచ్కుంద, ఏప్రిల్ 18 ( మనం న్యూస్ ): జనగణన-2027 కు సంబంధించిన మొదటి విడత 50 మంది (ఎన్యూమరేటర్స్) కు సూపర్వైజర్లకు శిక్షణా తరగతులు బిచ్కుంద మండల కేంద్రంలోని రైతు వేదిక బిచ్కుంద నందు శనివారం జనగణన మండల అధికారి, తహసీల్దార్ వేణుగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., జనగణనలో ఎన్యూమరేటర్స్ పాత్ర కీలకం అని, గృహ గణన, గృహ జాబితా తయారు చేయడం చాలా ముఖ్యమైన మొదటి కర్తవ్యం అని చాలా పకడ్బందీగా తప్పులు లేకుండా చేయాలని అన్నారు. మొదటి సారీ పేపర్ వాడకుండా మొబైల్ యాప్ ద్వారానే జనగణన జరుగుతుంది అన్నారు.

సహాయ జనగణన మండల అధికారి మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ఇండ్ల జాబితా తయారు చేయడంలో, గ్రామ వివరాలు నమోదు చేయడంలో సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులు సహకరిస్తారని వారి సహకారంతో తప్పులు లేకుండా జనాభా లెక్కలు తయారు చేయాలని తెలిపారు. మొదటి దశలో ఈ క్రింది విధంగా వివరాలు నమోదు చేస్తారు.

**ఇళ్ల జాబితా**

ప్రాంతంలో ఉన్న అన్ని ఇళ్లను గుర్తించి, వాటి వివరాలు నమోదు చేయడం.

**గృహ గణన**

ఇళ్ల సంఖ్య, నిర్మాణం, సౌకర్యాలు (నీరు, విద్యుత్, మరుగుదొడ్డి మొదలైనవి) గురించి సమాచారం సేకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణా శిబిరంలో మండల ఏఎస్ఓ , గిర్దావర్ సిబ్బంది మాస్టర్ ట్రైనర్ లు పాల్గొన్నారు.



# ఐదేళ్ల బాలుడి దారుణ హత్య

**- వివాహేతర సంబంధం నేపథ్యంపై సంచలనం**





కామారెడ్డి, ఏప్రిల్ 18 ( మనం న్యూస్ ): కామారెడ్డి పట్టణ కేంద్రంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో ఐదేళ్ల బాలుడు దారుణంగా హత్యకు గురైన ఘటన సంచలనం రేపింది. కాలనీకి చెందిన లక్ష్మీకి ఇద్దరు పిల్లలు ఉండగా, భర్తతో కలహాల కారణంగా గత ఆరు నెలలుగా లక్ష్మీ నరసింహులు అనే వ్యక్తితో కలిసి నివసిస్తోంది. శనివారం లక్ష్మీ పనిమీద బయటకు వెళ్లిన సమయంలో ఇంట్లో ఉన్న శ్రావణ్ (5)ను లక్ష్మీ నరసింహులు గొంతు పిసికి, నోరు, ముక్కు మూసి, నేలకేసి కొట్టి, కళ్లలో కారంపొడి పోసి హత్య చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనపై రాజంపేట గ్రామానికి చెందిన బాలుడి బాబాయ్ రమేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# వృద్ధుడిని మోసగించి సొమ్ము అపహరించిన నిందితుడి అరెస్ట్

**– నిందితుడి నుండి వెండి కడియం, బంగారు తాయత్తు స్వాధీనం.**

**– రిమాండ్కు తరలింపు**



బిచ్కుంద, ఏప్రిల్ 18 ( మనం న్యూస్ ): బిచ్కుంద పోలీస్ స్టేషన్ పరిధిలో గత ఏడాది జరిగిన ఒక చోరీ కేసును బిచ్కుంద పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ఈ వివరాలను బిచ్కుంద సీఐ యం. రవికుమార్ వెల్లడించారు. వివరాల్లోకి వెళ్తే., అక్టోబర్ 22, 2025న జాదవ్ బన్సీలాల్ తన వ్యవసాయ పొలానికి వెళ్తుండగా దౌల్తాపూర్ శివారులో గుర్తుతెలియని వ్యక్తులు ఆయనను అడ్డగించారు. మాయమాటలతో నమ్మించి, ఆయన వద్ద ఉన్న పది తులాల వెండి కడియం మరియు 1.5 గ్రాముల బంగారు తాయత్తును అపహరించుకున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు అప్పట్లోనే కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సాధారణ దర్యాప్తులో భాగంగా శనివారం పోలీసులు కందర్పల్లి శివారులో తనిఖీలు నిర్వహించారు. అక్కడ అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా, అసలు విషయం వెలుగులోకి వచ్చింది. నిందితుడు వర్ని మండలం, గోవూరు గ్రామానికి చెందిన గొప్ప భూమయ్యగా గుర్తించారు. నిందితుడు తాను చేసిన నేరాన్ని అంగీకరించడంతో పాటు, బాధితుడి వద్ద నుండి దొంగిలించిన వెండి కడియం మరియు బంగారు తాయత్తును పోలీసులకు అప్పగించాడు. పోలీసులు సదరు సొత్తును స్వాధీనం చేసుకుని నిందితుని రిమాండ్కు తరలించారు.

ఈ కేసును ఛేదించడంలో చురుకుగా వ్యవహరించిన బిచ్కుంద ఎస్ఐ రాజు మరియు పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించినట్లు సిఐ రవికుమార్ తెలిపారు.



## గోనుగొప్పుల గ్రామానికి తెలంగాణా పబ్లిక్ స్కూల్ మంజూరు

భీంగల్, ఏప్రిల్ 18 ( మనం న్యూస్ ): భీంగల్ మండలం గోనుగొప్పుల గ్రామానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు చేసినందుకు పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు గ్రామ సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. భీంగల్ మండలం గోన్గొప్పుల గ్రామ సర్పంచ్ చేపూరి చరణ్ గౌడ్ శనివారం హైదరాబాద్లో పీసీసీ అధ్యక్షుడిని కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా, పూలమాలలతో సత్కరించారు. గ్రామ అభివృద్ధికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు కావడం ఎంతో ఉపయోగకరమని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ నాయకులు భోజ గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.






## వారం లోపు ఫీజు బకాయిలు విడుదల చేయాలి

**– ప్రైవేట్ కళాశాల యాజమాన్యాల డిమాండ్.**

కామారెడ్డి, ఏప్రిల్ 18 ( మనం న్యూస్ ): గత నాలుగు ఐదు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు బకాయిల కారణంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, ముఖ్యంగా ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల మేనేజ్మెంట్ రాష్ట్ర అధ్యక్షులు బి. సూర్యనారాయణ రెడ్డి అన్నారు. వారం రోజులలోగా పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కళాశాలల రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం శనివారం కామారెడ్డిలో నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పాల్గొన్నారు. నాన్ ప్రొఫెషనల్ (జూనియర్, డిగ్రీ, పీజీ) కళాశాలల బకాయిలు సుమారు రూ.1500 కోట్ల వరకు ఉన్నాయని, అందులో కనీసం రూ.1000 కోట్లు వెంటనే విడుదల చేసి గ్రామీణ, పేద విద్యార్థులకు ఉపశమనం కల్పించాలని కోరారు. సమావేశంలో టీయూపీసీఎంఏ అధ్యక్షులు డా. ఎం. జైపాల్ రెడ్డి, కార్యదర్శి సుధాకర్, సభ్యులు హరి స్మరణ్ రెడ్డి, గురువిందర్ రెడ్డి, రాజు, మారయ్య గౌడ్, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## 2006-07 బ్యాచ్కు చెందిన విద్యార్థి నోగోళ్ల రమేష్‌కు ఘన సన్మానం

రెంజల్, ఏప్రిల్ 18 ( మనం న్యూస్ ): రెంజల్ మండలంలోని కందుకుర్తి గ్రామానికి చెందిన నోగోళ్ల రమేష్ డాక్టరేట్ సాధించిన సందర్భంగా పదవ తరగతి 2006-07 బ్యాచ్ తరపున స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని రమేష్కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి అసలైన హైలెట్గా నిలిచింది క్లాస్మేట్స్ ఐక్యత, స్నేహబంధం. 2006-07 బ్యాచ్కు చెందిన గౌతమ్, హన్మండ్లు, లక్ష్మణ్, రవిచంద్, హరిచంద్, రాఘు, సునీత, రాధ తదితరులు ఒకే వేదికపై కలుసుకుని తమ సహాధ్యాయి రమేష్ సాధించిన ఈ గొప్ప విజయాన్ని హర్షించారు. పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, అతని కృషి, పట్టుదలపై ప్రశంసలు కురిపించారు. క్లాస్మేట్స్ భావోద్వేగంగా స్పందిస్తూ, మా బ్యాచ్ నుండి డాక్టరేట్ సాధించడం గర్వకారణం. రమేష్ మా అందరికీ ప్రేరణ అని పేర్కొన్నారు. వారి హాజరు కార్యక్రమానికి ప్రత్యేక ఉత్సాహాన్ని తీసుకువచ్చింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుత., రమేష్ విజయాన్ని కొనియాడుతూ విద్యార్థులు కూడా ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థి ఉపాధ్యాయ బృందం పాల్గొని రమేష్ను ఘనంగా అభినందించింది. ఈ సన్మాన కార్యక్రమం స్నేహబంధాల సాక్షిగా, ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా జరిగింది.

## 2006-07 బ్యాచ్‌కు చెందిన విద్యార్థి నోగోళ్ల రమేష్కు ఘన సన్మానం

రెంజల్, ఏప్రిల్ 18 ( మనం న్యూస్ ): రెంజల్ మండలంలోని కందుకుర్తి గ్రామానికి చెందిన నోగోళ్ల రమేష్ డాక్టరేట్ సాధించిన సందర్భంగా పదవ తరగతి 2006-07 బ్యాచ్ తరపున స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని రమేష్కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి అసలైన హైలెట్గా నిలిచింది క్లాస్మేట్స్ ఐక్యత, స్నేహబంధం. 2006-07 బ్యాచ్కు చెందిన గౌతమ్, హన్మండ్లు, లక్ష్మణ్, రవిచంద్, హరిచంద్, రాఘు, సునీత, రాధ తదితరులు ఒకే వేదికపై కలుసుకుని తమ సహాధ్యాయి రమేష్ సాధించిన ఈ గొప్ప విజయాన్ని హర్షించారు. పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, అతని కృషి, పట్టుదలపై ప్రశంసలు కురిపించారు. క్లాస్మేట్స్ భావోద్వేగంగా స్పందిస్తూ, మా బ్యాచ్ నుండి డాక్టరేట్ సాధించడం గర్వకారణం. రమేష్ మా అందరికీ ప్రేరణ అని పేర్కొన్నారు. వారి హాజరు కార్యక్రమానికి ప్రత్యేక ఉత్సాహాన్ని తీసుకువచ్చింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుత., రమేష్ విజయాన్ని కొనియాడుతూ విద్యార్థులు కూడా ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థి ఉపాధ్యాయ బృందం పాల్గొని రమేష్ను ఘనంగా అభినందించింది. ఈ సన్మాన కార్యక్రమం స్నేహబంధాల సాక్షిగా, ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా జరిగింది.



# చలివేంద్రాన్ని ప్రారంభించిన మునిసిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి

**– బాటసారులకు చల్లటి నీటి సదుపాయం.**



కామారెడ్డి, ఏప్రిల్ 18 ( మనం న్యూస్ ): కామారెడ్డి పట్టణ కేంద్రంలో వేసవి తాపం తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో బాటసారులు, ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు మునిసిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఎండ తీవ్రతలో ప్రజలకు చల్లటి మంచినీరు అందించాలనే ఉద్దేశంతో ఈ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మానవ సేవయే మాధవ సేవ అనే భావనతో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా బాటసారులు, ఆసుపత్రికి వచ్చే రోగులు, ప్రయాణికులకు ఎంతో ఉపయోగం కలుగుతుందని పేర్కొన్నారు.



చలివేంద్రం వద్ద నీటిని వృథా చేయకుండా అవసరమైనంత మాత్రమే వినియోగించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆన్వార్, కాళ్ల గణేష్, వాజీద్, యునుస్, కళ్లెం సత్యం, చిట్టీబాబు, సిద్ధిక్, శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు భాస్కర్ శర్మ, లింబాద్రి, బంధం ప్రవీణ్, యూత్ కోఆర్డినేటర్ దేవునూరి శ్రీనివాస్, సూర్య తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు, ఇందిరమ్మ ఇళ్ల పనుల పరిశీలన

**– మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్.**

కామారెడ్డి, ఏప్రిల్ 18 ( మనం న్యూస్ ): కామారెడ్డి పట్టణ కేంద్రంలోని 23వ వార్డులో జరుగుతున్న సీసీ రోడ్డు మరియు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ శనివారం పరిశీలించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీసీ రోడ్లకు సమృద్ధిగా వాటర్ క్యూరింగ్ చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సుల్తానా బేగం యూనుస్, ఆన్వార్, కళ్లెం సత్యం, కాళ్ల గణేష్, వాజీద్, చిట్టిబాబు, సిద్దిక్, బంగారు దేవదాస్, ప్రేమ్, నాగరాజు, సూర్య ప్రకాష్ తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.

## నడిమి తాండలో చలివేంద్రం ప్రారంభం




మెండోరా, ఏప్రిల్ 18 ( మనం న్యూస్ ): మెండోరా మండలంలోని నడిమి తండా గ్రామ పంచాయతి పరిధిలో శనివారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ బీ. రవి నాయక్ ప్రారంభించగా, ఉప సర్పంచ్ బీ. వెంకటేష్ సహా గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు చల్లని తాగునీరు అందించేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీను, గణేష్, సురేష్, వినోద్ ,బాబు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## మెండోరా మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

మెండోరా, ఏప్రిల్ 18 (మనం న్యూస్ ):ఇమెండోరా మండల కేంద్రంతో పాటు బుస్సాపూర్, సావెల్, వెల్లటూర్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యం రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని సూచించారు. ధాన్యంలో తేమ శాతం 17 లోపు ఉండేలా చూసుకుని, బాగా ఆరబెట్టిన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. 'ఏ' గ్రేడ్ రకానికి క్వింటాకు రూ. 2389, కామన్ రకానికి రూ. 2369 ధరలు నిర్ణయించబడినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని, కొనుగోలు చేసిన ధాన్యానికి సకాలంలో చెల్లింపులు జరుగుతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గంగరాజు ఏపిఎం, సీసీలు, వివో, వివోఏ లు, నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ నోముల శ్రీనివాస్, సర్పంచులు, ఉప సర్పంచులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.









## గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లోకి జనసేన నేతలు

కామారెడ్డి, ఏప్రిల్ 18 ( మనం న్యూస్ ): కామారెడ్డి పట్టణ కేంద్రంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జనసేన పార్టీ జిల్లా నాయకులు, క్రెడా సంఘం అధ్యక్షుడు గణగోన లక్ష్మి నర్సాగౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు క్రెడా ప్రధాన కార్యదర్శి రాంచందర్ నాయక్, కోశాధికారి మాదాస్ రాజలింగం తదితరులు కాంగ్రెస్ కండువా ధరించారు. ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ., కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై చేరడం హర్షణీయమన్నారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరిన నాయకులు రేవంత్ రెడ్డి పాలనపై విశ్వాసంతో కాంగ్రెస్లో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గుండె చికిత్సకు ఆర్థిక సాయం

**టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి**

కామారెడ్డి, ఏప్రిల్ 18 ( మనం న్యూస్ ): కామారెడ్డి నియోజకవర్గం మాచారెడ్డి మండలం ఘనపూర్ గ్రామానికి చెందిన లోయపల్లి లక్ష్మి కుటుంబానికి టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి రూ.2.50 లక్షల ఎల్ఓసి చెక్కును అందజేశారు. గత ఆరు నెలలుగా గుండె సమస్యతో బాధపడుతున్న లక్ష్మి విషయాన్ని కాంగ్రెస్ యువ నాయకులు రాజశేఖర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే



స్పందించిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి శస్త్రచికిత్స కోసం ఈ ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో యువ నాయకులు రాజశేఖర్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.